
వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 270 శనివారం | 04 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## బీఆర్ఎస్‌కు 'రాపోలు' రాజీనామా



### పోస్టు ద్వారా తిరిగి పంపిన గులాబీ కండువా

తెలంగాణ రథ సారధి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని ప్రాంతీయ ఉద్యమ పార్టీలో 2022 అక్టోబర్‌లో అడుగు పెట్టిన తను ఆ అనుబంధాన్ని తెంచుకుంటున్నానంటూ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత రాపోలు ఆనంద భాస్కర్ ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్ కు పంపించారు. తాను పార్టీలో ప్రవేశించినపుడు కప్పిన గులాబీ కండువను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు పోస్టు ద్వారా తిరిగి పంపిస్తున్నట్లు వెల్లడించారు. తనతోపాటు పార్టీలో చేరిన మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు మహమ్మద్ మొహినుద్దీన్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు తీగల లక్ష్మన్ గౌడ్ కూడా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. – వరంగల్ వాయిస్, వరంగల్



# పల్లా పెత్తనమేంది..?

భారత రాష్ట్ర సమితిలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. పార్టీలో ఆయన పెత్తనం ఎక్కువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసీఆర్‌కు వెన్నంటి ఉంటూ అన్నిటిలో తల దూర్చుతాడనే ఆరోపణలున్నాయి. ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ.. పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారన్న విమర్శలున్నాయి. పల్లా నియంతృత్వ వైఖరి వల్లే అసలైన తెలంగాణ వాదులకు అన్యాయం జరుగుతోందన్న ప్రచారం సాగుతోంది. గ్రౌండ్ లెవల్‌లో వాస్తవ పరిస్థితులను అధిష్ఠానానికి వివరించకుండా అనుచరుడైన ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కట్టబెట్టడంపై పార్టీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. ఆయనను మార్చకుంటే ఇంచార్జి పదవి నుంచి తప్పుకుంటానంటూ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ హెచ్చరించగా కేటీఆర్‌ను కలిసిన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సీనియర్లు, ఉద్యమ కారులకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీజేపీ సిద్ధాంతాలను నరనరాన ఒంటబట్టించుకున్న రాకేష్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అభ్యర్థిని మార్చకుంటే ఓటమి ఖాయమంటూ హెచ్చరిస్తున్నారు.
- వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి

**బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ చిచ్చు**

రాకేష్ రెడ్డికి టికెట్ కేటాయింపుపై గుర్రు

**పార్టీ శ్రేణుల్లో మొదలైన తిరుగుబాటు**

కేటీఆర్‌ను కలిసిన వినయ్ భాస్కర్

**ఇంచార్జి నుంచి తప్పుకుంటానన్న ఎమ్మెల్సీ పోచంపల్లి**

భగ్గుమంటున్న సీనియర్ నేతలు మార్చకుంటే ఓటమి ఖాయం..



వివరాలు 2లో..



2లో

## ఎమ్మెల్సీ ఇస్తామని.. మామ, అల్లుడు మోసం చేశారు

బీఆర్ఎస్ దోర్నకల్ మండలాధ్యక్షుడు నున్న రమణ

పదవికీ, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా



8లో

## నిండు మనసుతో ఆశీర్వదించండి

హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తా..



8లో

## చింతపండు, యూరియా బస్తాల మధ్య.. గంజాయి రవాణా

నలుగురు అరెస్ట్ | 9.5కిలోల గంజాయి స్వాధీనం

శనివారం 04, మే 2024
www.warangalvoice.net

# 'పల్లా' పెత్తనమేంది..?



వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో..

**బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ చిచ్చు**

**రాకేష్ రెడ్డికి టికెట్ కేటాయింపుపై గుర్రు**

**పార్టీ శ్రేణుల్లో మొదలైన తిరుగుబాటు**

**కేటీఆర్‌ను కలిసిన వినయ్ భాస్కర్**

**ఇంచార్జి నుంచి తప్పుకుంటానన్న ఎమ్మెల్సీ పోచంపల్లి**

**భగ్గుమంటున్న సీనియర్ నేతలు**

**మార్చకుంటే ఓటమి ఖాయమంటూ హెచ్చరికలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయింపు బీఆర్ ఎస్ పార్టీలో చిచ్చు పెట్టింది. ఏనుల రాకేష్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించినట్లు బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఉద్యమకారులను, తెలంగాణ వాదులను కాదని గత అసెంబ్లీ ఎన్నిక సమయంలో పార్టీలో చేరిన ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ఏనుగుల రాకేశ్ రెడ్డికి టికెట్ కేటాయించడం ఏంటని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రాంగం దాగి ఉందని మండిపడుతున్నారు. గతంలో వరంగల్ నగరంలో బీఆర్ఎస్ పార్టీతో పాటు, అప్పటి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఏనుగుల రాకేష్ రెడ్డికి మేము ససేమీరా సహకరించమంటున్నారు. ఎమ్మెల్సీ టికెట్ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం, అధినేత కేసీఆర్, కేటీఆర్ పునారలోచన చేయాలని కోరుతున్నారు.

## ఉద్యమకారులను కాదని..

బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని కాదని ఇటీవల పార్టీలో చేరిన వారికి టికెట్ కేటాయించడం సరికాదని ఉమ్మడి వరగంల్ జిల్లా నాయకులు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వాసుదేవ్ రెడ్డి, గీత పారిశ్రామిక సహకార ఆర్థిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, ప్రముఖ విద్యావేత్త ఓ.నర్సింహా రెడ్డిలు ఎమ్మెల్సీ టికెట్ ఆశించినప్పటికీ వీరందరినీ కాదని ఏనుగుల రాకేష్ రెడ్డికి కేటాయించడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు దశాబ్దాలుగా జెండా మోసి పార్టీ ఎదుగుదలకు దోహదపడిన ఉద్యమకారులు మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో అభ్యర్థిని మార్చాల్సిందేనని పట్టుబడుతున్నారు.

## రాకేష్ రెడ్డికి షాక్ ఇస్తాం..

పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా రాకేష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఆపార్టీ సీనియర్ నేతలు, నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఉద్యమకారులు, పార్టీ సీనియర్లను పక్కనబెట్టి అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో చేరిన వ్యక్తికి టికెట్ కేటాయించడం సరికాదంటున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్లే రాకేష్ రెడ్డికి కేసీఆర్ టికెట్ ఖరారు చేశారని గుర్రుగా ఉన్నారు. శాసనసభ ఎన్నికల ముందు బీజేపీ నుంచి బీఆర్ ఎస్ పార్టీలో చేరిన రాకేష్ రెడ్డికి అవకాశం కల్పించడాన్ని పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాకేష్ రెడ్డికి సహకరించేది లేదని తేల్చి చెబుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డికి షాక్ ఇచ్చేందుకు సైతం సమాయత్తం అవుతున్నారు.

## 'పల్లా'తో పార్టీ సర్వనాశనం..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వల్లే పార్టీ నాశనం అవుతోందని ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు బీఆర్ఎస్ అధిష్ఠానాన్నిహెచ్చరిస్తున్నారు. ఆయన ఒంటెద్దు పోకడలతో అసలైన బీఆర్ఎస్ వాదులు పార్టీకి దూరమవుతున్నారని మండిపడుతున్నారు. ఉద్యమకారులంతో ఒక్కటై రాకేష్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెబుతామంటున్నారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పరిధిలో 4.61 లక్షల మంది పట్టభద్రుల్లో ఏ ఒక్కరు కూడా రాకేష్ రెడ్డికి ఓటు వేయకుండా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు. జంప్ జిలానీలకు టికెట్ ఇస్తే గుణపాఠం చెప్పి తీరుతామంటున్నారు. సీనియర్లను, పార్టీ విధేయులను కాదని పల్లా ద్వారా టికెట్ తెచ్చుకున్న రాకేష్ రెడ్డికి ఓటు అడిగే హక్కు లేదంటున్నారు. మేధావులు, విద్యావంతులు, తెలంగాణ వాదులు ఇలాంటి నయవంచకులకు బుద్ధి చెప్పాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. కేసీఆర్ వెంట పల్లా అనునిత్యం ఉంటూ.. అధిష్టానానికి తప్పుడు సమాచారమిస్తూ పార్టీని భ్రష్ఠు పట్టిస్తున్నారని తెలంగాణ ఉద్యకారులు కన్నెర్రజేస్తున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు. టికెట్ ఇప్పించిన పల్లానే రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలంటున్నారు.

## మార్చకుంటే ఓటమి ఖాయం..

బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి రాకేష్ రెడ్డికి ఊహించని నిరసన ఎదురవుతోంది. పార్టీ అధిష్టానం పునరాలోచన చేసి తెలంగాణ ఉద్యమకారులకే ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి. శనివారం హైదరాబాద్ లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావును మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ధాస్యం వినయ్ భాస్కర్ కలిసి తాజా పరిస్థితిని వివరించారు. పార్టీ సీనియర్లు, ఉద్యమకారులకు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాకేష్ రెడ్డి విషయంలో పునరాలోచించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని మార్చకుంటే ఇంచార్జి పదవినుంచి తప్పుకుంటానంటూ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. అభ్యర్థిని మార్చకుంటే ఓటమి ఖాయమంటున్నారు. పార్టీకి రాకేష్ రెడ్డి ఏమి చేశారో పల్లా చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి సంగతి తేల్చుతామంటూ ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆఎస్ శ్రేణులు అల్టిమేటం జారీ చేశారు.





# మంటగలిసిన.. మానవత్వం

**బతికుండానే శిశువును పాతిపెట్టిన కర్కోటకులు**

**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన అడ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు సజీవంగా పూడ్చి పెట్టిన అమానవీయ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు అటుగా వెలుతుండగా కదులుతున్నట్లు అనిపించడంతో మట్టిని తోడి చూడగా అందులో అడశిశువు దర్శనమిచ్చింది. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించగా ఘటన స్థలానికి చేరుకున్న వారు కేసు నమోదు చేసుకొని శిశు వును ఆసుపత్రికి తరలించి వైద్య సదుపాయాలు అందించారు.

# ఎమ్మెల్సీ ఇస్తామని.. మామ, అల్లుడు మోసం చేశారు

**బీఆర్ఎస్ దోర్నకల్ మండలాధ్యక్షుడు నున్న రమణ**

**పదవికీ, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** 2014 అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్సీ ఇస్తానని నమ్మించి మామ, అల్లుడు తనను మోసం చేశారని బీఆర్ఎస్ డోర్నకల్ మండలాధ్యక్షుడు నున్న రమణ హాట్ కమెంట్స్ చేశారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటణలో ఎమ్మెల్సీ ఆశ చూపించి తన వద్ద ఉన్న ఆర్థిక వనరులను ఖర్చు చేయించారని ఆరోపించారు. 2014 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సత్యవతి రాఠోడ్ కు మద్దతు ఇచ్చి గెలిపిస్తే మొదటి లిస్టులోనే ఎమ్మెల్సీ పదవి ఇస్తామంటూ హరీష్ రావు, సత్యవతి రాథోడ్, కడియం శ్రీహరి వాగ్దానం చేశారన్నారు. వారి అభ్యర్థన మేరకే వైసీపీని వీడీ టీఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. ఇందకుగాను సత్యవతి రాథోడ్ కు ఆర్థిక వణరులు సమకూర్చి అమె గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేశానని వివరించారు. ఆ తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీ ఇవ్వాలంటూ కేసీఆర్, హరీష్ రావుల చుట్టూ అనేకమార్లు తిరిగినప్పటికీ న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖర్చు చేసిన డబ్బులు అయినా తిరిగి ఇవ్వాలని మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. దీంతో మానసిక వేదనకు గురై తాన బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వంతో పాటు డోర్నకల్ బీఆర్ఎస్ మండలాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## బీజేపీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, చిల్పూర్ :** మండలంలోని చిన్న పెండ్యాల గ్రామం నుంచి గౌడ సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి ప్రవీణ్, గ్రామ గౌడ సంఘ అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, సభ్యులు రాజా మోహన్ గౌడ్, మొగిలి గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రవి గౌడ్, రామ్ చరణ్ గౌడ్ లకు వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే చిన్న పెండ్యాల గ్రామ ఉప సర్పంచ్ ఈర్ల రూపేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రామగుండ శ్రీనివాస్ తదితరులు చేరారు. అదే విధంగా వంగాలపల్లి గ్రామ సర్పంచ్ అరూరి ప్రణిత – ప్రభుదాస్, వార్డు సభ్యులు నూనె సదానందం, ప్రవీణ్ కుమార్, బాల స్వామి, సత్య వేద, కుమ్మరి సంఘం నాయకులు నారాయణ, గిరి, లింగం, నాయి బ్రాహ్మణ సంఘం వెంకటేశ్వర్లు తదితరులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, నాయకులు బొజ్జపల్లి సుభాష్, బీజేపీ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపెల్లి సార లింగమూర్తి, అదే విధంగా గ్రామ బీజేపీ నాయకులు దోమ రవీందర్ రెడ్డి, పూజారి స్వామి, శాగ పవన్, మేదరి రాజు, మాచెర్ల రమేష్, రామడుగు సమ్మయ్య, చుక్క లాజర్, ఇల్లందుల బుచ్చయ్య, చుక్క అరుణ్, ఇల్లందుల ఎల్లయ్య, ఇల్లందుల పాల్, చుక్క వెంకటయ్య, మహేందర్, పూజారి నరేష్, గడ్డమీద అశోక్, ఇల్లందుల ప్రభాకర్, ఇల్లందుల లింగం ముదిరాజ్, సంఘం నాయకులు శాగ గోపాల్, బంజారా సంఘం నాయకులు లక్ష్మీపతి, లింబానాయక్, పద్మశాలి సంఘం నాయకులు శ్యామల రాములు, యువ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పినపల్లి భాస్కరాచారికి జాతీయ పురస్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భాస్కరాచారి వివిధ హోదాల్లో సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ నెల 19న ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలులో జరిగే కార్యక్రమంలో అతిథుల చేతుల మీదుగా భాస్కరాచారికి పురస్కారం ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా బీరప్ప స్వామికి బోనాలు



**వరంగల్ వాయిస్, రఘునాథ్‌పల్లి :** మండల కేంద్రంలో అత్యంత వైభవంగా బొడ్రాయి శ్రీ దుర్గమ్మ పండుగ కార్యక్రమాలు జరిగాయి. కన్నుల పండువగా చూడ ముచ్చటగా జరిగిన ఈ కార్యక్రమంలో పురష్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ కామరతి బీరప్ప స్వామి వారికి బోనాలు సమర్పించారు. ఈ మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాలలో స్థానిక కురుమలే కాకుండా వారి బంధువులు, మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర కురుమ యువత కమిటీ కార్యవర్గ సభ్యుడు ద్యావర రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒగ్గు డోలు వాయిద్యాలతో మహిళలు బోనాలు ఏర్పాటు చేసుకుని తలపై పెట్టుకొని శ్రీ బీరప్ప స్వామి ఆలయానికి చేరుకుని స్వామి వారికి బోనాలు సమర్పించారు.

# బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్‌లో వంద శాతం విజయం బీఆర్ఎస్‌దేనని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నడికూడా మండలం వరికోల్, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, నడికూడ గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ లో భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇటు కాంగ్రెస్‌కు, అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని అన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో అధికార కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఇప్పటికే ఆ పార్టీపై ప్రజాగ్రహం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణలో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి లేదని విమర్శించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నాయకులు నందికొండ గణపతిరెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, భీముడి నాగిరెడ్డి, తిప్పర్తి సాంబశివ రెడ్డి, నల్లెల లింగమూర్తి, గురిజపల్లి ప్రకాష్ రావు, మేడిపల్లి శోభన్, సుదాటి వెంకటేశ్వర్ రావు, చందా కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవితను నిర్ణయించేది ఓటు

### సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచాన్ని అరచేతిలో ఇమిడేలా చేసిన మొబైల్ ను ప్రజలు ఎంత ప్రాణప్రదంగా, జాగ్రత్తగా వాడుకుంటున్నారో దేశ భవితను నిర్ణయించే ఓటును కూడా అంతే గోప్యంగా, బాధ్యతగా వినియోగించుకోని ఓటు విలువను గౌరవించాలని ప్రముఖ సామాజికవేత్త, ఓటర్ చైతన్య పోరాట యోధుడు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కాకాజీ కాలనీలోని ఎమ్మెస్ రెడ్డి కాంప్లెక్స్ మొబైల్ వర్తకులు, టెక్నీషియన్లతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. ఓటు హక్కే కాదు, మన బాధ్యత అని తప్పకుండా 13న జరిగే లోక్ సభ ఎలక్షన్లలో పవిత్రమైన ఓటును బాధ్యతగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వర్తకులంతా సానుకూలంగా స్పందిస్తూ వారు వారి కుటుంబ సభ్యులతో ఓటు వేయడమే కాకుండా వారి వద్దకు వచ్చే కస్టమర్లను కూడా ఓటు వేసే విధంగా ప్రోత్సహిస్తామని వాగ్దానం చేయడంతో పాటు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ ఓటు ప్రాముఖ్యత నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, శ్రవణ్ కుమార్, రాజు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలి



**వరంగల్ వాయిస్, ఖిల్లా వరంగల్ :** లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తూర్పుకోట బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ సువర్ణ సురేష్, కవిత శ్రీకాంత్ లు కోరారు. ఈ సందర్భంగా తూర్పు కోట కొత్తగడ్డ బూత్ నెంబర్ 227పరిధిలో బూత్ కన్వీనర్ మంద శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సువర్ణ సురేష్, కవిత శ్రీకాంత్ లు మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలో కి వచ్చిందన్నారు. అలాగే దేశంలో బీజేపీ పేదరికం, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చి నిరుద్యోగం, పేదరికాన్ని, నిత్యావసర ధరలు పెంచి పేదలను మరింత పేదలుగా చేస్తుందన్నారు. సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసారని, కేవలం అంబానీ, ఆదానీలను పెంచి పోషిస్తూ పేదల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. కాబట్టి, ప్రజలందరూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పేలా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు వనపర్తి ధర్మరాజు, జెట్టి చందర్, రాజబోయిన రమేష్, బోలుగొడ్డు అరుణ్, చరణ్, రాజమల్లు, బేర వేణు, కుమార్, సోమేశ్వర్, జనార్దన్, మధు, విజయ్, రమేష్, మల్లేష్ యాదవ్ లతో పాటు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలోని పరకాల పట్టణ బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మండల అధ్యక్షుడు దగ్గు విజేందర్ రావుతో పాటు దుబ్బాక నటరాజ్, పొట్లపెల్లి సుధాకర్ రావు, దగ్గు మాధవరావు, కొక్కిరాల సంపత్ రావు, పోలినేని విజేందర్ రావు, కొదటి బాపురావు, దగ్గు రమేష్ రావు, దగ్గు రవీందర్ రావు, దగ్గు దిలీప్ రావు, దగ్గు ప్రేమ్ చందర్ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి 50 మంది బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బీజేపీలో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దగ్గు విజేందర్ రావు మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి భారతదేశానికి ఎనలేని కృషి చేస్తున్న బీజేపీపై ఉన్న మక్కువతో ఇంతకుముందు ఆర్ఎస్ఎస్ పార్టీలో పనిచేసిన వ్యక్తిగా రాబోయే ఎన్నికలలో మరో మారు ప్రధానిగా నరేంద్ర మోడీని చేయాలనే సంకల్పంతో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం బీజేపీలో చేరానని అన్నారు. దేశం సంక్షేమంగా ఉండాలని నరేంద్ర మోడీ రైతుల కోసం, పేద, ధనిక వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, దేశమే తన కుటుంబంగా భావించే నరేంద్ర మోడీ పార్టీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పరకాల పట్టణ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో పేదల ప్రభుత్వం రావాలి

## కూరపాటి వెంకట్ నారాయణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దశాబ్ద కాలం నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు పరోక్షంగా కానీ, ప్రత్యక్షంగా కానీ, ఏ ఆర్థిక ప్రయోజనం చేసే పథకాలు అందించక పోవడం శోచనీయమని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆవేదన చెందారు. శనివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం-సామాజిక న్యాయం సాధించుకుందాం- కేంద్రంలో మార్పు కోరుకుందామనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ వెంకట్ నారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కుబేర్లను పెంచి పోషిస్తూ పేదవర్గాలపై అపారమైన ఆర్థిక భారాన్ని మోపడం జరిగిందని దుయ్యపట్టారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య వినియోగదారులపై డీజిల్, పెట్రోల్, గ్యాస్, జీఎస్టీ మొదలకు పన్నులు విధించి 70 లక్షల కోట్లు నిర్దాక్షిణ్యంగా వసూలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం సాధారణ పౌరులపై 30శాతం ఆదాయపన్ను వసూలు చేస్తూ అత్యధిక ప్రత్యక్ష పన్నులు చిరు ఉద్యోగులు, సాధారణ వ్యాపారుల నుంచి వసూలు చేస్తున్నది. కార్పొరేటీకరణ ద్వారా లక్షల కుటుంబాలు చిరు వ్యాపారం తమ వృత్తులను వ్యాపారాలను కోల్పోయి పేదరికంలోకి నెట్టి వేయబడ్డారు. దేశంలో లక్షల కోట్ల సంపద వేలాది కోట్ల రూపాయల సంవత్సర ఆదాయం పొందుతున్న కార్పొరేట్ సంస్థలపై కేవలం 23 శాతం కార్పొరేట్ పన్ను మాత్రమే వసూలు చేస్తున్నారు. కేంద్ర విధానాలన్నీ తిరోగమన దశలో ఉన్నాయని ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు. మోడీ పాలనలో ప్రపంచంలోనే దాదాపు 180 దేశాలలో మన దేశం మానవాభివృద్ధిలో మరింత దిగజారిపోయిందని అన్నారు. ప్రపంచ స్థాయిలో 2014లో 128వ స్థానంలో ఉండగా గత పది సంవత్సరాలలో 136వ స్థానానికి దిగజారిందని తెలియజేశారు. ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కేంద్ర సంస్థలలో 30 లక్షల ఉద్యోగాలు మూలుగుతూ ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎదులాపురం తిరుపతి, డాక్టర్ వంగల సుధాకర్, మేకల వీరన్న యాదవ్, తక్కలపల్లి రాజగోపాల్ రావు, పుల్లూరు సుధాకర్, పొన్నాల ఫ్రాన్సిస్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, సీహెచ్ వీరసోమయ్య, అలువోజు రవీంద్రచారి పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని 60వ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కు మద్దతుగా శనివారం 60వ డివిజన్ వడ్డేపల్లి లో చింత చెట్టు నుంచి మిడిదొడ్డి వాడ వరకు ప్రచారంలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో 60వ డివిజన్ అధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, రామరాజు, యాదగిరి, అడప రాము, ప్రవీణ్, నరేష్, బాబీ, చందు, శివ, శ్రీకాంత్, రమేష్, లక్ష్మీప్రసన్న, శృతి, నిరీష, బూత్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌ను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ వెంకటాపూర్ మండల ఎన్నికల ఇంచార్జి గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వెంకటాపూర్ గ్రామంతో పాటు ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి రాజేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నాయకులతో కలసి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, అలాంటి కాంగ్రెస్ పార్టీ దేశంలో సైతం అధికారంలోకి రావాలని, అందుకు ఇక్కడ బలరాం నాయక్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. బలరాం నాయక్ గెలుపునకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మిల్కురి ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు చేన్నోజు సూర్యనారాయణ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, గ్రామకమిటి అధ్యక్షులు చెన్నోజు శ్రీను, బోయిని సుధాకర్, నాయకులు జంగిలి రవి, మెంతుల వంశీ, వీరబోయిన మధు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని మెతరాజులపల్లి గ్రామంలో శనివారం మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే ఊరుకు పక్కనే ఉన్న చెరువులో జరుగుతున్న వంద రోజుల పని కూలీలతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే తక్షణ పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. శాసనసభ ఎన్నికల్లో మెట్ట మొదటగా ఇదే గ్రామం నుంచిఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన విషయాన్ని ఎమ్మెల్యే మురళి నయక్ గుర్తు చేసుకున్నారు. నమ్మకంతో శాసనసభ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా భారీ ఆధిక్యంతో గెలిపించారో, ఇప్పుడు బలరాం నాయక్ ను కూడా భారీ మెజార్టీ ఈ గ్రామం నుంచి అందించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం వరంగల్ లోక్ సభ ఇంచార్జి, పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం శనివారం 36, 37, 38, 39, 42, 43, 44, 64వ పోలింగ్ బూతులలోని అన్ని ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటిక ప్రచారం నిర్వహించింది. పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, డోర్ స్టిక్కర్, కరపత్రం అందిస్తూ, రాష్ట్ర కేంద్ర మేనిఫెస్టోలను ప్రజలకు వివరిస్తూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరారు. అందుకే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు, బూతుల అధ్యక్షులు, కమిటీ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** వరంగల్ లోక్ సభ నియోజకవర్గ ఇంచర్జి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరికోల్, పులిగిల్ల, రాయపర్తి గ్రామాలలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. పులిగిల్ల గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. రాయపర్తి గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మారం దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పులిగిల్ల ప్రచార కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మండలం మహిళా అధ్యక్షురాలు భోగం కమల, రాయపర్తి ఎంపీటీసీ మల్లారెడ్డి, నడికూడ మండల జడ్పీటీసీ కరుణాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బల్లు రమేష్, ప్రధాన కార్యదర్శి బచ్చుటి మోహన్ రావు, యూత్ అధ్యక్షుడు దేంగు ప్రవీణ్, నల్ల సుభాష్ రెడ్డి, కుక్కల రాజన్న, పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కౌకొండ గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భారీగా కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పేర్వాల లింగయ్య, నడికూడ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాదీక్ పాషా, మత్స్యకార మండల అధ్యక్షుడు గోల్కొండ మోహన్, మైనార్టీ మాజీ కోప్షన్ సభ్యుడు మహ్మద్ హైదర్, దళిత మోర్చా నడికూడ మండల అధ్యక్షులు మేకల రత్నమ్, దాల్తా బాజీ, శంకర్ రావు భాజీ, సాంబయ్య, దాల్తా బాజీ. బాపూరావు, తోట వీరేష్, పున్నం ఓదెలు, మడిశెట్టి అశోక్, గోల్కొండ రవి, గోల్కొండ మొగిలి, మేకల రవి, మేకల రఘుపతి, మోర్తాల రవి, రోషగాని శంకర్ రావు, రోషగాని శామారావు, మన్యం చంద్రమౌళి, మన్యం సత్యం, అల్లే శోభన్, పెర్వాల ఓంకార్, మేకల రాజు, చుక్క మహేందర్, మేకల రమేష్, మేకల కుమార్ (టీవీఎస్) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఈర్ల చిన్ని, గోల్కొండ సదానందం, పర్ణం తిరుపతిరెడ్డి, కౌకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల చిరంజీవి, ఉపాధ్యక్షులు గట్టు శీను, ప్రధాన కార్యదర్శి ఎండీ లాల్, సీనియర్ నాయకులు ధర్మల సదానందం, మేకల కుమారస్వామి, మోర్తాల రాజు, ముక్కెర సురేష్ పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్తిస్తూ 5వ డివిజన్ సుభాష్ నగర్ లోని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, నారాయణగిరి రాజు, నలబోల వినయ్, విశాల్, సాయి, వినోద్, రవీందర్, మూల ప్రభాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడియం కావ్యను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మడిపల్లి, దుబ్బ తండా గ్రామాలలో కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంచుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఇన్చార్జిలు కందాడి అశోక్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, నల్లపు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, సోమిరెడ్డి, లుంబా నాయక్, ఓబీసీ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, మహిళా అధ్యక్షురాలు దీకొండ రాధిక, నాయకులు సాయి మల్లు, వెంకటేశ్వర్లు, వీరమనేని రమేష్, పబ్బాల రాము,బందు శ్రావణి, రాహుల్, అరుణ్ కుమార్ అశోక్, యాకుబ్, జంపయ్య, దీకొండ నర్సయ్య, జ్యోతి, ధర్మ, మోహన్, కొమ్ము ప్రభాకర్. కొమ్ము సోమన్న, బందు వెంకన్న, వడ్లకొండ యాకన్న, యసరపు మల్లేష్ , చెడిపల్లి మల్లేష్, యాకేష్ కన్నా, బందు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇందిరమ్మ రాజ్యం



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం శనివారం వరంగల్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం 49వ పోలింగ్ బూత్ పరిధిలోని అన్ని ఏరియాలలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలను కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ కరపత్రం అందిస్తూ ఇండియా కూటమి విజయం కోసం ప్రతిఒక్కరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 49 వ బూత్ ఇంచార్జి డాక్టర్ మడికొండ శ్రీనివాస్, బూత్ కన్వీనర్ బండి శ్రీధర్, బూత్ నాయకులు బందారి జయపాల్, ఆర్ఎంపీ రజినీకాంత్, వీర్ల శంకర్, వీర్ల బాబు, బందారి శివుడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం చల్ల ధర్మారెడ్డి ఆదేశానుసారము పరకాల మున్సిపాలిటీ 15 22వ వార్డ్ పరిధిలోని 40 43 వ బూత్ ల లో కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 19వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ 19వ డివిజన్ లో వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, దేవదాయ శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నల్లగొండ రమేష్, అంబి సాంబరాజు, కూచన రవీందర్, పద్మ గంగాధర్, దుగ్యాల రాము, సిలువేరు రాజు, మాదినేని మల్లేశం, పల్లకొండ హరికుమార్, జంగంప్రభాకర్, మధు, పాలకుర్తి హరి, రేపూడి కిరణ్, సమ్మక్క, సిలువేరు రాజేష్, ప్రకాష్ అమ్మ పలు బ్లాకుల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్న వృద్ధుడు




**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా 66వ డివిజన్ 7వ వార్డులో గల వయోవృద్ధుడు హసన్ పర్తి చేనేత సహకార సంఘం కార్యదర్శి కనుకుంట్ల ముత్తయ్య 95, (పద్మశాలి) శనివారం తన నివాసంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను వినియోగించుకొని సంతోషం వ్యక్త పరిచారు.

# వేసవిలో ఆయిల్ పామ్ తోటలను కాపాడుకోవాలి

### ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అనిత శ్రీ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** వేసవిలో ఆయిల్ పామ్ తోటలను కాపాడు కోవాలని డోర్నకల్ డివిజన్ ఉద్యాన అధికారి అనిత శ్రీ అన్నారు. శనివారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆయిల్ పామ్ నర్సరీని, పలు ఆయిల్ పామ్ తోటలను డివిజన్ ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి అనిత శ్రీ సందర్శించారు. ఆయిల్ పామ్ వేర్లు భూమికి సమాంతరంగా పెరిగే వేరు వ్యవస్థ , వేర్లు రెండు అడుగులు లోతులో మాత్రమే ఉంటుంది కనుక, వేసవిలో ఆయిల్ పామ్ తోటలలో భూమిని దున్న వద్దని రైతులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో నీరును దఫ దఫాలుగా డ్రిప్పర్ల ద్వారా అందించాలన్నారు. మొక్కల చుట్టూ జనుము విత్తుకొని వేడి గాలుల నుంచి మొక్కలను కాపాడుకోవాలన్నారు. జనుము పూత వచ్చిన తరువాత ముక్కలు ముక్కలుగా కోసి మొక్క/చెట్టు చుట్టూ వేసుకోవాలి (దీని వలన సేంద్రీయ పదార్థం భూమిలో పెంపొందుతుంది). మొక్కల పాదులలో తేమ ఉండే విధంగా చూసుకోవాలన్నారు మల్చింగ్ వేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ ఉప ఉత్పత్తులైన గెలల పీచు ఖాళీ గెలలు మొదలైన వాటిని మల్చింగ్ గా వాడాలి (దీని వలన సేంద్రీయ పదార్థం భూమిలో పెంపొందుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలలో నీటి కుంటలు, నీరు నిలవ ఉండే నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** పరకాల నియోజక వర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లోని గొర్రెకుంట, పోతరాజుపల్లి, రెడ్డిపాలెం, మొగిలిచర్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో శుక్రవారం సాయంత్రం గొర్రెకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా గొర్రెకుంట క్రాస్ నుంచి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలగొండ ప్రవీణ్ ఎమ్మెల్యే రేవూరిని గజమాలతో సత్కరించారు. ఎలగొండ ప్రవీణ్, కొండేటి కొమరారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో మీ అందరి అభిమానంతో తాను శాసన సభ్యునిగా గెలిచానని నాపై నమ్మకంతో గెలిపించిన ప్రజల కార్యకర్తలే నాకు ధైర్యం మీరే నాకు బలం కొత్త పాత నాయకులని తేడా లేకుండా సమిష్టిగా కష్టపడి పనిచేయండి పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువగా మెజార్టీ ఓట్లు వచ్చేలా కృషి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద తన గౌరవాన్ని నిలబెట్టాలని ఆయన కోరారు. మాయమాటలతో ప్రజలను మోసం చేసి రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్ బొంద పెట్టాలి, రాముడిని అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీజేపీని ఎదగనివ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమరారెడ్డి, గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, పీసీసీ ప్రచార కార్యదర్శి గాదే దయాకర్, గొర్రెకుంట మాజీ సర్పంచ్ జన్ను రేణుక, గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్, మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు బుర్ర కవిత, గొర్రెకుంట గ్రామ అధ్యక్షుడు సంపత్, మొగిలిచర్ల గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి, పోతురాజు పల్లి గ్రామ అధ్యక్షుడు దొమ్మటి శంకర్, రెడ్డి పాలెం గ్రామ అధ్యక్షుడు మచ్చ భాస్కర్, 15వ డివిజన్ ఉపాధ్యక్షుడు ల్యాదెళ్ల ఆనందం, యూత్ అధ్యక్షుడు జెల్లా రాజ్ కుమార్, 16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్, దాసరపు సారయ్య, మహమ్మద్ జానీ, గుండెకారి రవి, వై భరత్, సింగపురం రాజేష్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం సురేందర్, ప్రేమ్ సాగర్, కటుకూరి సారయ్య, కటుకూరి రవి, కోట జ్యోతి, కందుల అశోక్, గాజు శ్రీను, బందేల ప్రవీణ్, ఇడ్ల రాజు, గాజు రాకేష్ పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల కోసం ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్ అవ్వడానికి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, కరపత్రాలతో ఇంటింటా విస్తృత ప్రచారం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ,హెచ్ఈసీ, ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం ఉన్నాయన్నారు. తమ కళాశాలలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు నర్సింగ్, ఉన్నత చదువుల్లో ఉత్తీర్ణత సాధించడమే కాక తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. అదేవిధంగా విద్యార్థి జైన్ అయిన వెంటనే వేల రూపాయల తెలుగు అకాడమీ పుస్తకాలు ఇవ్వబడునని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కాలర్ షిప్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. కెరియర్ గైడెన్స్, ప్రతి వారం విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం హిమబిందు, సునీల్, శైలేందర్, వేణు, కల్పన, మల్లికార్జున్, డాక్టర్ రవీంద్ర నాయక్, శ్రీనివాస్, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరూరి సమక్షంలో బీజేపీలో చేరికలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన – కర్నాకర్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చందరాజు యాదగిరి, అన్నందాస్ అశోక్, గన్నరం కుమార్, బండి వెంకటయ్య, గడ్డం సదానందం, మునిగాల వెంకటరత్నం, మునిగాల బాబు వీరితో పాటు 60 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కుందూరు రాజేష్ రెడ్డి, మునిగాల కట్టయ్య, బొల్లికొండ వినోద్, బుర్ర రాజన్ బాబు, దువ్వ నవీన్, కొలిపాక కుమార్ బాబు, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాపల్లి :** పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. మే 5 నుంచి 8 వరకు జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియపై సెక్టార్ అధికారులు, ఈవీఎం కమిషనింగ్ అధికారులతో శనివారం ఐడీఓసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 నుంచి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను రెండు కేటగిరీలుగా విభజించడం జరిగిందని, మన జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునే ఉద్యోగులు, తమ సొంత జిల్లాలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సోమవారం ప్రత్యేక సెలవు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వారిచ్చిన ఆప్షన్ ప్రకారం జిల్లాలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2245 మంది ఉద్యోగులు మన జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 4 రూములు ఏర్పాటు చేయగా 1 నుండి 3 వరకు (వరంగల్-15) నియోజక వర్గానికి చెందిన ఓటర్లు, మిగిలిన 4 వ నంబర్ గదిని ఇతర జిల్లాల నియోజక వర్గంలకు సంబంధించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కు వినియోగానికి ఏర్పాట్లు ఆయన తెలిపారు. ఫార్మాట్ 3 ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల రూం నంబర్, నియోజకవర్గ నంబర్, క్రమ సంఖ్య వివరాల స్లిప్ అందచేయాలని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మాస్టర్ డేటాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఓటర్లు ఎన్నికల సంగం 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మంగిలాల్, సెక్టార్ అధికారులు, కమిషమింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతేనే బయటకు రావాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



**వరంగల్ వాయస్, భూపాలపల్లి :** అత్యవసరమైతేనే బయటకు రావాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. ఎండల తీవ్రతను తట్టుకోవడానికి చలివేంద్రాలు ఉపయోగకరంగా వుంటాయనినారాయణ బాబు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ మరియు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనజిల్లా ప్రధాన న్యాయమూర్తి రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల యొక్క తీవ్రత విపరీతంగా ఉందని, ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ, అధ్యక్షులు పోచన్న, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోజుకో పార్టీ మారుతున్న నాయకులు





**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయాల్లో జంపు జిలానీలు ఎక్కువవుతున్నారు. తాము ఉన్న పార్టీని వీడి మరో పార్టీలో చేరడం, తర్వాత కొందరు ఆ పార్టీకి కూడా గుడ్ బై చెప్పి తిరిగి గతంలో తాము పని చేసిన పార్టీ గూటికి చేరటం జరుగుతుంది. పరకాల పట్టణంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10వ వార్డు యూత్ నాయకుడు తెల్లారే తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాడు. బీఆర్ఎస్ నాయకులు గులాబీ కండువా కప్పి స్వాగతించారు. ఒకరికి మించి ఒకరు ప్రలోభాలకు గురి చేస్తూ యువకులను పార్టీలు మారే విధంగా ప్రధాన రాజకీయ పార్టీల నేతలు కొందరు కృషి చేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పార్టీ మారటం కండువాలను మార్చుకోవడానికి రాజకీయ నేతలు కొందరు ఆరాటపడుతుండటం చూచి ఇవేమీ రాజకీయ పార్టీలను ప్రజలు చర్చించుకుంటున్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి




**వరంగల్ వాయిస్, ములుగు :** పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఏ పి.ఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి. శ్రీజ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆన్నారు. పీఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎలక్షన్ కమిషన్ నుంచి రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని తెలియజేశారు. 7 టేబుల్స్ ద్వారా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, కలేక్టరేట్ సూపర్ డెండెంట్ రాజ్ ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కళావతి భాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూర్, సీహెచ్ సీను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. తరువాత అన్ని కార్యక్రమాలపై చర్చించారు. ముల్కనూరు ప్రా. ఆ. కేం అన్ని జాతీయ కార్యక్రమాలలో 100శాతం సాధించాలని లేకుంటే, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ఈ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు కావలసినన్ని అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఫార్మసీ, ల్యాబ్ లను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ పృథ్వీ, ఫార్మసిస్ట్ శ్రీదేవి,హెచ్.వీ పద్మ, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. తరువాత గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కూడా సందర్శించడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి సదుపాయాలు సేవలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. వార్డులు డెలివరీ గదిని, ఇతర రూములను పరిశీలించి తగిన సూచనలు చేశారు. నార్మల్ డెలివరీలు తప్పకుండా సీహెచ్ సీలో చేయాలని చెప్పారు. అలాగే ఎండాకాలంలో అవసరమైన మందులు ఓఆర్ఎస్ మొదలైనవి తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ హనుమంతరావు, నర్సింగ్, ఆఫీసర్లు స్వాతి పాల్గొన్నారు. అనంతరం గార్ల పట్టణంలోని హర్ష డయాగ్నస్టిక్స్ సెంటర్, సాయి ప్రథమ చికిత్స కేంద్రాలను సందర్శించారు. వీటిలో అర్హత లేకున్నా, పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న హర్ష డయాగ్నొస్టిక్ సెంటర్ కు నోటీసు అందజేశారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి కళావతి బాయితో కావేటి మంగమ్మ ఇంచార్జి డీపీహెచ్ఎన్ఓ, బి.మహేందర్ రెడ్డి ఆరోగ్య విద్య బోధకులు పాల్గొన్నారు.

## 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యావకాశం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 10వ తరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు హనుమకొండ నయీంనగర్ లోని, రాజస్థాన్ కోటా మోషన్ జూనియర్ కాలేజీలో ఐఐటీ, నీట్, ఇంటర్ కోచింగ్ లో 2సం. పూర్తి ఉచిత కోచింగ్, అలాగే 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు కుడా ఐఐటీ, నీట్ ఇంటర్ కోచింగ్ లో కాలేజీ ట్యూషన్ ఫీజు లో 50శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మోషన్ జూనియర్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఐఐటీ, మెడికల్ సీట్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మోషన్ కాలేజీ లో ప్రతభ కలిగిన ఉత్తమ విద్యార్థులను గుర్తించి వారికి ఉచితంగా విద్యను అందివ్వనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలియజేశారు. మిగితా వివరాలకు మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ నయీంనగర్, హనుమకొండ బ్రాంచ్ లో గానీ, లేదా 9703000850/51/52 సెల్ నంబర్స్ లలో సంప్రదించగలరని అయన తెలిపారు.

## మత్స్యశాఖ చైర్మన్‌గా ప్రణయ్ దీప్ ముదిరాజ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని గోపాల్ పూర్ కు చెందిన శ్రీ దారబోయిన ప్రణయ్ దీప్ ను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ (మత్స్యశాఖ) చైర్మన్గా నియమిస్తూ తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఉత్తర్వులు జారిచేశారు. ఈ సందర్భంగా దారబోయిన ప్రణయ్ దీప్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డిని శనివారం ప్రజాభావన్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



# ముగింపు దశకు డబుల్ ఇస్మార్ట్

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ఒకటి. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఈ సినిమా వస్తుండగా.. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజా షెడ్యూల్ ముంబైలో స్టార్ట్ అయినట్లు చిత్రయూనిట్ రాసుకోచ్చింది. పూరీ ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని టాక్. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.

# ప్రభాస్ ప్రేమకథా చిత్రమ్



గడిచిన కొన్నేళ్లల్లో ప్రభాస్ సరైన ప్రేమకథలో నటించలేదు. అన్ని యాక్షన్ తరహా చిత్రాలే. ఇప్పుడు ప్రేమకథకి ముహూర్తం కుదిరింది. జులై నుంచే ఆయన కొత్త ప్రేమాయణం మొదలు పెట్టనున్నారు. ప్రస్తుతం కల్కి 2898 ఎడి', 'సలార్ 2' 'రాజాసాబ్' చిత్రాలతోపాటు కన్నప్పలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. వీటితోపాటు ఓ లవ్‌స్టోరీ చేయడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హను రాఘవపూడి దర్శకత్వంలో.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాని నిర్మిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పక్కాగా సిద్ధమైనట్టు సినీ తెలిసింది. ప్రేమ ప్రధానంగా సాగే పీరియాడిక్ యాక్షన్ కథతో ఈ చిత్రం ఉండబోతున్నట్టు సమాచారం. 'సీతారామం' తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కథానాయిక ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. మరో పక్క మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయని సమాచారం. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఎ.డి' జూన్ 27న విడుదల కానుంది.



# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

## మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా

### దేవకీ నందన వాసుదేవ టైటిల్ ఖరారు



టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరో సినిమా తర్వాత రెండో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దేవకీ నందన వాసుదేవ అనే టైటిల్‌తో ఈ సినిమా రానుండగా.. జాంబిరెడ్డి ఫేం ప్రశాంత్ వర్మఈ చిత్రానికి కథనందిస్తున్నాడు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాలదర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు, టీజర్‌ను విడుదల చేయగా మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. నేడు అశోక్‌గల్లా పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే అనే రోమాంటిక్ మెలోడిని చిత్రయూనిట్ విడుదల చేసింది. 'ఏమయ్యిందే గుండెకు.. ఏనాడు లేదే ఇంత ఉలుకు.. నీ వల్లే కాదని అనకు.. ఏమయ్యిందో తెలిసే వరకు' అంటూ సాగిన ఈ ప్రేమ పాట సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ పాటకు సురేష్ గంగుల లిరిక్స్ అందించాడు. ఈశ్వర్ దత్ పాడాడు.



## క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా 'ధర్మం కోసం యుద్ధం – 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ప్రజా సేవే నా లక్ష్యం

**నేను సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి రాలేదు**

**కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం**

**వరంగల్ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాది రాజకీయ కుటుంబం..నాన్న లాగే ప్రజా సేవ చేయాలన్నదే నా లక్ష్యం..అంతేకాని సంపాదించుకునేందుకు నేను రాజకీయాల్లోకి రాలేదని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రచారంలో దూకుడు పెంచారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి శనివారం కాజీపేట, రెహ్మత్ నగర్ చౌరస్తాలో కడియం కావ్య ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారులను, రైతులను కలిశారు. ఈ ఎన్నికల్లో తనకే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మార్కెట్ లో పండ్లు, కూరగాయలు, ఆకూకూరలు అమ్ముతూ అందరినీ ఆకట్టుకున్నారు. తరువాత గ్రేటర్ వరంగల్ పరిధిలోని 62, 63 డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. నేను సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే ఐదు గ్యారంటీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో కూడా మహిళలకే పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు రూ.500కే గ్యాస్ కలెక్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందించామన్నారు. నిరుపేదల కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ప్రజల కోసమే పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 34 డివిజన్‌లో ఇంటింటి ప్రచారం..

కొండా దంపతుల ఆదేశాలతో, కాంగ్రెస్ నాయకులు శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం 'ఇంటింటికి కాంగ్రెస్' అనే నినాదంతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో శామంతుల శ్రీనివాస్ తో పాటు రావుల విజయరాంచందర్, అరుణ, రాధిక, లక్ష్మి, డాక్టర్ వెంకన్న, సుధాకర్, కిరణ్, రాజు, సురేష్, సతీష్, సారా సాంబయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

### 27వ డివిజన్‌లో..

కొండా దంపతుల ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 27 డివిజన్ అబ్బని కుంట, యాకుపుర, దయానంద కాలనీ, గిర్మాజీపేట, గుట్ట కింద, సీకేఎం హాస్పిటల్ ఎదురుగా, స్టేషన్ రోడ్, ఎల్బీఆర్ కాలనీ, శ్రీకృష్ణ కాలనీలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ భాషాపాక సదానందం, ఎర్రం కమల్, గుల్లపల్లి రామకృష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్, గూడ శారద, మంద శ్రీనివాస్, పోలెపాక విశాల్, బాబు కట్కూరి, అన్వేష్ షాబాదు, ప్రదీప్, యోగి, కొండమీది సదానందం, దౌడు నాగరాజ్, గూడ లావణ్య, కొత్తకొండ రేష్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతుల నాయకత్వంలో భారీ మెజార్టీ తెచ్చేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు.











# నిండు మనసుతో ఆశీర్వదించండి

**హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తా..**

**వరంగల్ వాయిస్, మడికొండ :** మీరు నిండు మనసుతో ఆశీర్వదిస్తే హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ నగర అభివృద్ధికి పాటు పడుతానని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. శనివారం మడికొండ ఆర్ఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల బూత్ కమిటీ, మండల విస్తృత స్థాయి సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, డీసీసీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మడికొండ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని, అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తొన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వరంగల్ నగరాన్ని ఏడ్యూకేషన్ హబ్ గా, ఐటీ హబ్ గా, ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దుతానన్నారు. నన్ను మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలి..మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, దొమ్మటి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతపండు, యూరియా బస్తాల మధ్య..**

# గంజాయి రవాణా

**నలుగురు అరెస్ట్ | 9.5కిలోల గంజాయి స్వాధీనం**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** చింత పండు, యూరియా బస్టాల మధ్య గంజాయి రవాణాకు పాల్పడుతూ నలుగురు ముఠా సభ్యులను హనుమకొండ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. మరోకరు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి నుంచి రూ.2.35 లక్షల విలువైన 9.5 కిలోల గంజాయితో పాటు నాలుగు సెల్ ఫోన్లు, చింత పండు బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెలితే.. ఎన్టీఆర్ జిల్లా పొన్నవరం మండలం వీర్లపాడుకు చెందిన ఈదర కృష్ణ నాగేశ్వరరావు, ఆనుమొలు వెంకట రమణ సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఏపీలోని సీలేరులో ఉన్న సురేష్ వద్ద గంజాయి కొనుగోలు చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా చింత పండు, యూరియా బస్టాల నడుమ గంజాయిని రహస్యంగా భద్రపరిచిన హనుమకొండలోని మహ్మద్ అబ్దుల్ రహీమ్, శ్రీకర్ త్రిపాటిలకు అందజేసేందుకు బస్సులో శుక్రవారం హనుమకొండకు చేరుకున్నారు. బస్టాండ్ పరిసరాల్లో వీరు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా హనుమకొండ ఎస్సై శ్రవణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్ళి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయి, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నింధితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. సీలేరుకు చెందిన సురేష్ మాత్రం పరారీలో ఉన్నట్లు దేవేందర్ రెడ్డి వెల్లడించారు. గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు హనుమకొండ పోలీస్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

### మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో..

ఎండు గంజాయిని చిన్న చిన్న పొట్లాలుగా చేసి విక్రయించేందుకు సిద్ధపడుతున్న శివనగర్ ప్రాంతానికి చెందిన కలకోట్ల చరణ్ ను శనివారం అదుపులోకి తీసుకున్నట్లు మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ పి.మల్లయ్య తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నత్లు వెల్లడించారు. ఇతని నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. దీని విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com